ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.08.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నారు. హైదరాబాద్ లో ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
2. పంట రుణాల మాఫీ విషయంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారంతో రైతులను గందరగోళం పరుస్తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
3. పంట రుణ మాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.
4. మేడిగడ్డ డ్యామేజి కుంగుబాటు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు భూపాలపల్లి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.

**<u>రుణమాఫీ-తుమ్మల</u>**

పంట రుణాల మాఫీ విషయంలో బీజేపీ , బీఆర్ఎస్ పార్టీ లు అసత్య ప్రచారంతో రైతులను గందరగోళ పరుస్తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. రెండు విడతల్లో పంట రుణ మాఫీ చేశామని , ఈ నెల 15న మూడవ , చివర దశను అమలు చేస్తామని చెప్పారు. కొందరు రైతులకు రుణమాఫీ జరగనట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయని , సాంకేతిక ఇబ్బందులు , ఇతర కారణాల వల్ల కొన్ని బ్యాంకులు కొన్ని ఖాతాల వివరాలు పంపలేదని స్పష్టం చేశారు. హైదరబాద్ లో నిన్న వ్యవసాయం, మార్క్ ఫెడ్ ఇతర అనుబంధ శాఖలపై మంత్రి సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, బ్యాంకర్ల తప్పిదాలను,

ఆధార్ తప్పులను, అక్షర దోషాలను సరి చేస్తామని తెలిపారు. రైతుల బాగోగులను ఎన్నడూ పట్టించుకోని ఎన్డీఏ- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పంట రుణ మాఫీని ప్రశ్నించడం వింతగా ఉందని తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

డెస్క్

.........

**<u>చేనేత-సీఎం</u>**

ఈరోజు జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో చేనేత రంగం ప్రధానంగా నిలిచిందని ఆయన తమ సందేశంలో పేర్కొన్నా రు. చేనేత రంగానికి పూర్వవైభవం తేవడాన్ని ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోందని , మహిళా శక్తి గ్రూపులు, ప్రభుత్వ శాఖల ద్వారా చేనేతను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లో ముఖ్యకార్యక్రమం రవీంద్ర భారతి లో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారానికి ఎంపికైన వరంగల్ కొత్తపేటకు చెందిన సామల సదానందం , ఆడెపు శ్రీనివాసులు , వరంగల్ కొత్త బండి కి చెందిన ఐదుగురు కార్మికులను సత్కరిస్తారు. వీరికి జ్ఞాపికతో పాటు 25 వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తారు.

డెస్క్/పిటిసి, వరంగల్

**<u>కిషన్ రెడ్డి</u>**

పంట రుణ మాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసగించిందని , తమకు రుణ మాఫీ కాలేదంటూ బీజేపీ కి హెల్ప్ లైన్ కు పెద్ద సంఖ్యలో ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఖరీఫ్ సీజన్ ముగిసిపోతున్నప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని నిన్న హైదరాబాద్ లో జరిగిన పార్టీ పదాధికారుల సమావేశంలో

తెలిపారు.  గత  బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను  విస్మరించి  ప్రజాభిమానం  కోల్పోతోందని వ్యాఖ్యానించారు.
డెస్క్

..........

**చేనేత-కేటీఆర్**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక  రామారావు చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

డెస్క్

**నల్లగొండ చేనేత**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ లో ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించారు. "చేనేత వాక్" ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చేనేత రంగంలో ప్రతిభ చూపిన కార్మికులను సన్మానించారు. చేనేత రంగానికి చేయూత నిచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు

పిటిసి, నల్గొండ

**చేనేత వరంగల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, చేనేతలకు అండగా ఉంటుందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను వరంగల్ , హన్మకొండ  జిల్లా  ల్లో ఘనంగా జరుపుకున్నారు.  జిల్లా కలెక్టర్లు శారద,  ప్రావీణ్య చేనేత కార్మికుల ర్యాలీని ప్రారంభించారు.

అనంతరం ప్రతిభా వంతులైన కార్మికులను కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో రాష్ట్రస్థాయి అవార్డులతో సత్కరించారు.

పిటిసి, వరంగల్

**పొంగులేటి-వరంగల్**

వరంగల్ స్మార్ట్ సిటీ పనులను డిసెంబర్ 31 తేదీలోగా , వరంగల్ లోని కాళోజీ కళాక్షేత్రం పనులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఆ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారు లను ఆదేశించారు. వరంగల్-ఖమ్మం మధ్య చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటుకు అవసరమైన భూమి సేకరించాలని , వరంగల్ ఇన్నర్ , ఔటర్ రింగ్ రోడ్లు , విమానాశ్రయం సేకరించే భూములకు సంబంధించి రైతులక సంతృప్తికరమైన సాయం అందించాలని సూచించారు. వరంగల్ అభివృద్ధిపై మంత్రి కొండా సురేఖతో కలసి శ్రీనివాసరెడ్డి నిన్న హైదరాబాద్ లో సమీక్ష నిర్వహించారు.

డెస్క్

**అటవీ పాలసీ-సురేఖ**

రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ శాఖ ద్వారా ఎకో పర్యాటక విధానం తీసుకువస్తామని , అందులో జల పర్యాటకానికి ప్రాధాన్యం ఇస్తామని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. రాష్ట్రంలో 30 నుంచి 40 పర్యాటక అనువైన ప్రాంతాలను అధికారులు మంత్రికి వివరించగా , అందుకు అనువైన, అవసరమైన ప్రణాళిక రూపొందించాలని ఆమె ఆదేశించారు.

డెస్క్

...........

**గిరిజన పోడు సాగు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజన రైతులందరికీ వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బ్యాంకు

అధికారులను ఆదేశించారు. వారు బోర్ లు వేసుకునేందుకు త్వరితగతిన అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని , బోర్లకు కూడా ఉచిత విద్యుత్ ను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం

**ప్రభుత్వ ఆస్పత్రులు-ప్రసవాలు**

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులలలోనే అత్యధిక ప్రసవాలు జరిగేలా చూడాలని ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తగ్గుతున్నాయని, వీటి పై వైద్య అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ లోని 30 పడకల ఆసుపత్రి , పెద్దపల్లిలోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన నిన్న సందర్శించారు. గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని , నూరు శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరగాలని , సకాలంలో టీకాలు అందజేయాలని ఆయన చెప్పారు.

పీటీసీ...పెద్దపల్లి

**కేసీఆర్ కు నోటీసులు**

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు , మాజీ మంత్రి హరీశ్ రావు తో సహా ఎనిమిది మందికి భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ న్యాయస్థానం నోటీసులు జారీచేసింది. నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ ను స్వీకరించిన న్యాయస్థానం వచ్చే నెల 5న విచారణ జరపనున్నట్లు పేర్కొంది.

పీటీజీ....జయశంకర్ భూపాలపల్లి

**జలాశయాలు-నీరు**

ఎగువ ప్రాంతం నుంచి శ్రీశైలం, నాగార్జున జలాశయాలకు, అక్కడి నుంచి దిగువకు వరద నీరు ప్రవహిస్తోంది. జూరాల, సుంకేసుల జలాశయావిడుదల చేస్తున్నారు. అక్కడి రెండు రాష్ట్రాల

జల విద్యుత్ కేంద్రాల నుంచి 60 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు వదులుతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. నాగార్జున సాగర్ కు ఎగువ నుంచి దాదాపు 3లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తుండటంతో ప్రాజెక్టు 18 గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు.

డెస్క్,...పీటీసీ..నల్గొండ

**పులిచింతల**

సూర్యాపేట జిల్లా పులిచింతల జలాశయంలోకి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ నుంచి అదనపు నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో పులిచింతల జలాశయంలోకి నీరు చేరుతూ ప్రస్తుతం 154 అడుగులకు చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు.

పీటీసీ...సూర్యాపేట

......

**ఎస్బీఐ ఛైర్మన్**

భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్బీఐ) ఛైర్మన్ గా తెలుగు వ్యక్తి చల్లా శ్రీనివాసులు శెట్టి నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆయన నియామకాన్ని ఖరారు చేసింది. ప్రస్తుత ఛైర్మన్ దినేష్ కుమార్ ఖారా ఈనెల 28న పదవీ విరమణ చేస్తారు.

డెస్క్

**ఎస్సీ కమిషన్**

కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును సత్వరం అందేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అధికారులకు సూచించారు. జిల్లా జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రు ల్లో పడకలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో దాదాపు 10 వేల మంది స్వయం సహాయక సంఘాలకు

చెందిన 3 వేల 149 మంది ఎస్సీ మహిళలకు తమ సంస్థ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు నిన్ మంచిర్యాలలో జరిగిన సమీక్ష సమావేశంలో చెప్పారు.

పీటీసీ...మంచిర్యాల

**రోడ్డు ప్రమాదం**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద గత రాత్రి ఆర్టీసీ బస్సు , ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ మరణించాడు. బస్సు డ్రైవర్, కండక్టర్ సహా 12 మంది గాయపడ్డారు. కాగా, ప్రమాదం పాలైన బస్సును టాటా ఎస్ వాహనం ఢీకొనడంతో దాని డ్రైవర్ గాయపడ్డాడు. బాధితులను కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

పీటీసీ...కరీంనగర్

**సస్పెన్షన్**

రైతుల నుంచి వసూలు చేసిన రుణాలు 32 లక్షల రూపాయలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి ఎ. గంగా రెడ్డిని అధికారులు సస్పెండ్ చేశారు.

పీటీసీ....రాజన్న సిరిసిల్ల